



-ఎ. విజయలక్ష్మి,

స్త్రీ గురించి — అబల ఆదిశక్తి, ప్రేమమయి—ఈర్ష్యాళువు, క్షమా మూర్తి—చపలురాలు.. ఈవిధంగా పరస్పర విరుద్ధాలయిన పదాలతో వివరణలు వింటూ ఉంటే ఒళ్ళు మండిపోతుంది. కామేశ్వరికి. అసలు ఎవరికి వారు అవసరాన్ని బట్టి తదనుకూలంగా అనటమే కాని, ఆమె ఆంతర్యం తెలుసుకున్న వారెవరు? తెలుపటానికైనా అవకాశం ఇచ్చిన వారెవరు? ఆమెకు వాస్తవంగా భావదాస్యం నుండి ముక్తి, సముచిత స్థానం లభించాయా! ఇలా ఎన్నో ప్రశ్నలు, ఎన్నో ఆలోచనలు మనసులో మెదిలి ఉద్విగ్నురాలవుతూ ఉంటుంది కామేశ్వరి.

కామేశ్వరికి ఈ జిజ్ఞాస, ఈ వ్యాకులత కొత్తగా కలిగినవేమీ కాదు. చిన్నతనం నుండీ ఇంట్లో తండ్రి, అన్నల ప్రవర్తనలో తమ అక్క చెల్లెళ్ళ పట్ల ఆడపిల్ల అన్న చిన్న చూపు ఉన్నట్లు అర్థం అయినప్పటి నుండీ ప్రారంభమయింది.

పిన్నిని బాబాయి కొడితే నిస్సం పట్టు వేసుకుని కాలు జారి పడ్డావి



శిల్ప సౌందర్యం ఫోటో—కె. జి. వసేశన్ (తిరుప్పు-14)

తనం కలిగిస్తున్న బాధకు లొంగిపోయి పెండ్లి చేసుకున్నది.

అత్తవారి ఇంటికి వెళ్ళిన తరవాత ఆ జీవితంకూడా ఆమె అభిప్రాయాలలో మార్పు తేలేకపోయింది. మరొకతె వచ్చి కొడుకును తన నుండి లాక్కుంటున్నదని అత్తగారి ఆరాటం, పరాయి వ్యక్తిగా భావించే మరుదులు, ఆడుపడుచులు, భర్త ఇవన్నీ చూచికూడా ముభావంగా ఊరుకోవటం తనకు భరించలేనివే అయినా, వాటిని ఎలా మౌనంగా భరించిందో ఇప్పటికీ ఆశ్చర్యమే! మొన్నకు మొన్న ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడాడు! భార్యకూడా మనిషే నన్న జ్ఞానమే లేకుండా మాట్లాడాడు. అందుకే తాను వచ్చేసింది. అమ్మ అడిగితే ఆరోగ్యం సరిగా లేక వచ్చానని చెప్పింది. కాని, ఎంత కాలం? తరవాత? ఆ తరవాత గురించి ఎన్నో ఆలోచనలు. ఒకటీ స్థిరంగా లేక ఆలోచనలతో అలిసిపోయి నిద్ర పోయింది.

• • •

ఎనిమిది గంటలకు తల్లి నిద్ర లేపితే లేచింది. మంచం మీద నుండి లేవాలనిపించలేదు. అమ్మతో అబద్ధం ఆడినా ననుకున్నా, నిజంగా ఒంట్లో సరిగా ఉండటంలేదు అనుకున్నది. మెల్లగా లేచి దంతధావనం కానిచ్చి వచ్చి కూర్చున్నది. తల్లి కాఫీ తెచ్చే లోపల పక్క వాటాలో నవ్వులు వినపడితే ఆగలేక చూచింది. బాలమ్మ, భర్త అయిన రామలింగానికిబుగ్గలలోకి ఆవిరులు వచ్చాయి. శరీరంలో టిఫిన్ ప్లేటు అందిస్తూ ఏదో చెపుతూ ఉంటే అతను పకపక నవ్వుతూ ఏదో సమాధానం చెపుతున్నాడు. నిన్నటి ఆ జంట పరిస్థితి, ఈ రోజు పద్ధతి చూస్తుంటే ఆడపుట్టుక పుట్టినందుకు శరీరం ఉడికి పోయింది. కడుపులో ఏదో తెలియని బాధ, చికాకు కలిగాయి. తల్లి ఇచ్చిన కాఫీ ఒక గుక్క మింగిందో, లేదో వాంతి వచ్చినట్లయి తూలుతూనే దొడ్డిలోకి పోయి భళ్ళున వాంతి చేసుకున్నది. అంతే. తరవాత తెలియ లేదు.

కళ్ళు తెరిచేటప్పటికి పక్క వీథిలోని డాక్టరమ్మ, తల్లి ఇద్దరూ కనిపించారు. డాక్టరమ్మ నాడి చూస్తూ నవ్వుతూ అడిగింది: "స్నానం చేసి ఎన్ని రోజు లయిందోయ్?"

"రోజూ చేస్తూనే ఉన్నానండీ" అన్నది నీరసంగా.

"మామూలు స్నానం కాదోయ్. ఆ . . . స్నానం" అన్నది దీర్ఘం తీస్తూ. కామేశ్వరి తెల్లబోయింది. నిజమే, చాలా ఎగించింది. తాను గమనించనే లేదు.

డాక్టరమ్మ నవ్వుతూ, "సందేహం లేదండీ. మీరు ఊహించింది నిజమే. ఈ మానసిక ఆందోళన, నీరసం, వాంతులు ,.. అన్నీ ఆ లక్షణాలే. మీ అమ్మాయి తల్లి కాబోతున్నది" అన్నది. కామేశ్వరి చిరు కంపం కలిగింది.

"అంత సిగ్గూ ఇప్పుడే పడితే ఎలా? మీ వారి కోసం కాస్త దాచుకో" అని బుగ్గ మీద చిన్నగా తట్టి, మందులు వ్రాసి ఇచ్చి వెళ్ళిపోయింది డాక్టరమ్మ.

రాత్రి తొమ్మిదయింది. ఆ రోజంతా ఎలా గడిచిందోకూడా కామేశ్వరికి తెలియ లేదు. బయట చిరుజల్లు పడుతూ బాగా చల్లగాలి వీస్తున్నది. కిటికీ నుండి వాన తుంపరులు చల్లి చల్లగా మీద పడుతూ ఉంటే మనస్సు తేలిపోతున్నట్లుగా ఉన్నది. నిగ్రహించు కున్నా తెలియని పులకింత, నరాలలో చిత్రమైన జలదరింపు కలుగు తున్నాయి. కళ్ళ ముందు ఏవేవో రంగు రంగుల ఊహా చిత్రాలు చూస్తూ, చిత్రమైన అనుభూతితో కళ్ళు మూసుకుని పడుకుని ఉన్నది. కరెంటు పోవటంతో కొవ్వొత్తి వెలిగించి పెట్టి వెళ్ళింది తల్లి. "కామూ!" ఆ పిలుపు చెవిలో గుస గుస లాడి ఒళ్ళంతా చక్కలిగింత పెట్టి బలవంతంగా కళ్ళు తెరిచింది. భర్త సుందరం పెదవులు చెవి మీద నుండి చెంప మీదుకు పాకుతున్నాయి. కళ్ళు నులుముకుని చూచింది. కల కాదు, నిజమే! భర్త నిజంగా వచ్చాడు. మంచం మీద నుండి లేచింది. సుందరం మంచం మీదా కూర్చున్నాడు. ఒక్క నిమిషం ఆగి, "ఎంత సేపయింది వచ్చి?" అన్నది.

"ఇప్పుడే వచ్చాను" అన్నాడు బయటకు వెళ్ళాలని ఉద్యుక్తురాలయింది కాని, కాళ్ళు కింద అంటుకు పోయాయనిపించింది. వెళ్ళే ప్రయత్నం చూచి, "కొంచెం మంచినీళ్ళు ఇస్తావా?" అన్నాడు సుందరం. మంచి నీళ్ళు తెచ్చి ఇచ్చింది. గ్లాసు అందుకుని పక్కకు పెట్టి, రెండు చేతులలో భార్య నడుం చుట్టి, ఆమె ఉదరం మీద నెమ్మదిగా ముఖం ఆన్చి, "కామూ! ఇన్నాళ్ళు ఎలా ఉండగలిగావు? నా మీద కోపం పోలేదా? నాకు మాత్రం ఇంట్లోనూ, మనస్సు లోనూ గాఢాంధకారం వ్యాపించి నట్లయింది. నీవు రానిదే నాకు వెలుగు లేదు, కామూ!" అన్నాడు సన్నటి స్వరంతో

అతని స్వరంలో ఎంతో ఆవేదన, నివేదన ఉన్నట్లు తోచి వివశురాలయింది. 'నిజంగా తాను లేకపోతే అతని [illegible]వరు చూస్తారు! అతనికి ఎంత ఇబ్బంది!' అతను పసి బాలుడై తన [illegible] కోసం ప్రార్థిస్తున్నట్లు అనిపించి మనస్సు ఆర్ద్రమై పోయింది. అతని తలను కౌగిలించుకుని మెత్తని, [illegible] తన పొట్ట మీద అతని ముఖాన్ని [illegible]ఆప్యా...తతో అదుముకున్నది కామేశ్వరి. బయట జల్లు పడుతూనేఉంది. కొవ్వొత్తి మాత్రం విసురు గాలి ఎదా పెదా ఊపుతున్నా ఊగుతూ గదిని ప్రకాశవంతం చేస్తూనే ఉంది.

★